క్లుప్తంగా

సివిల్స్ పరీక్షలపై అవగాహన



వేములవాడఅర్బన్: అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరియర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో టీజీఎస్సీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారితో సివిల్స్ పరీక్షలపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ.. విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత సివిల్స్ కోచింగ్ శిక్షణను ఉపయోగించుకోవాలన్నారు. శిక్షణ కేంద్ర కోర్స్ కోఆర్డినేటర్ మధు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఈనెల 7 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



మాట్లాడుతున్న అశోక్

వేములవాడఅర్బన్: పట్టణ సీఐటీయూ కార్యాలయంలో వేములవాడ టెంపుల్ రోడ్డు ఏరియాలో పని చేసే గుమస్తాల సమావేశం శుక్రవారం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం అశోక్ మాట్లాడుతూ.. రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజన్న గుడి ముందున్న మెయిన్ రోడ్డు వెడల్పులో దుకాణాలను తొలగించడంతో దుకాణాల్లో పని చేసే గుమస్తాలకు ఉపాధి కోల్పోయారన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. నాయకులు ఎగుమంటి ఎల్లారెడ్డి, ప్రకాశ్, రాజు, శివ తదితరులున్నారు.

కేంద్రీయ విద్యాలయం సందర్శన



సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ

తంగళ్లపల్లి: పద్మనగర్ గ్రామంలోని కేంద్రీయ విద్యాలయాన్ని శుక్రవారం ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణ సందర్శించారు. కేవీ పరిసరాలను పరిశీలించి మొక్కలు నాటేందుకు అనువైన స్థలాన్ని గుర్తించి మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అధికారులు పాల్గొన్నారు.

పిచ్చి కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి



మృతిచెందిన గొర్రె పిల్ల

వీర్నపల్లి: మద్దిమల్లతండాలో శుక్రవారం పిచ్చి కుక్కల దాడిలో మాలోత్ బాలుకు చెందిన మూడు గొర్రె పిల్లలు మృతిచెందాయి. వీటి ధర దాదాపు రూ.20వేల వరకుంటుందని ఆవేదన వ్యక్తం చేశాడు.

కార్యవర్గం ఎన్నిక



సిరిసిల్లటౌన్: పెద్దూర్‌లో గోపాల యూత్ అసోసియేషన్ కొత్త కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గౌడుగు మధుయాదవ్, ఉపాధ్యక్షుడిగా సాలేంద్రి మహేశ్‌యాదవ్, కోశాధికారిగా సాలేంద్రి కిరణ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గంగుల వేణుయాదవ్, కార్యదర్శిగా గౌడుగు వేణు ఎన్నికయ్యారు.

చెక్కు అందజేత

వేములవాడ: దేశాయిపల్లి గ్రామంలో లబ్ధిదారు కళ్యాణం భారతమ్మ కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.45వేల చెక్కును కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అందజేశారు. నిమ్మ వినోద్‌రెడ్డి, ఒంటెల గోపాల్‌రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్‌రెడ్డి, ఏమిరెడ్డి సురేందర్‌రెడ్డి, సంధి శ్రీనివాస్‌రెడ్డి, కొంకటి మధుకర్, ఒంటెల లక్ష్మారెడ్డి, గోపు బాపురెడ్డి, లక్ష్మణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: శ్రీగాధలో విద్యుదాఘాతంతో మృతిచెందిన బందెల రాజయ్య కుటుంబానికి సెస్ తరపున రూ.5లక్షల చెక్కును శుక్రవారం సెస్ మండల డైరెక్టర్ గొరినేని నారాయణరావు చేతుల మీదుగా అందించారు.

నాయకుల ముందస్తు అరెస్టు

గంభీరావుపేట: నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తలపెట్టిన సచివాలయ ముట్టడి నేపథ్యంలో ముస్తాబాద్ మండలంలోని డీవైఎఫ్ఐ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

వాగులోనే అనుమతులు..!

- 3 మండలాలకు మూలవాగే ఆధారం



లింగంపల్లి మూలవాగులోనే అనుమతులిస్తున్న రెవెన్యూ సిబ్బంది

వేములవాడరూరల్: మూలవాగు ఇసుక అంటేనే బంగారంగా భావిస్తారు. అలాంటి ఇసుకకు వేములవాడ మండలమే కాకుండా కోనరావుపేట, చందుర్తి, వేములవాడ రూరల్ మండలాలకు అధికారులు ఇక్కడి నుంచి అనుమతులిస్తున్నారు. ఈ అనుమతులను మూలవాగులోనే సంబంధిత ట్రాక్టర్ల నంబర్లు రాసి ఇవ్వడంపై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామ మూలవాగు నుంచి ఇందిరమ్మ ఇళ్లు, ఇతర ప్రభుత్వ నిర్మాణాలకు ఇసుకను ఇవ్వడానికి రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఇసుక క్వారీకి అనుమతులిచ్చారు. ఈ ప్రాంతం నుంచి తరలించేందుకు ప్రధానంగా ప్రభుత్వం అందజేసిన ఇందిరమ్మ ఇళ్లకు మొదటి ప్రాధాన్యమివ్వాలని జిల్లా అధికారులు ఆదేశించారు. వేములవాడ మండలంతోపాటు కోనరావుపేట, చందుర్తి మండలాల నుంచి వచ్చే ట్రాక్టర్లకు మూలవాగులోనే అనుమతులిస్తూ ఇసుకను తరలిస్తున్నారు. ట్రాక్టర్ల డ్రైవర్లకు అనుమతి పత్రాలిస్తున్న రెవెన్యూ అధికారులు ఆ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారు ఇంటి వద్ద ఇసుక డంప్ చేసి ఒక పత్రాన్ని ఆ గ్రామ కార్యదర్శికి అందజేయాలి. ఇది ఇక్కడి అధికారులిచ్చిన నిబంధన. కానీ ఏ మండలం నుంచి, ఏ గ్రామం నుంచి ఎన్ని ట్రాక్టర్లు వస్తున్నాయి అనేది మాత్రం ఇక్కడి రెవెన్యూ అధికారుల దగ్గర వివరాల్లేవు. కొంతమంది నాయకులు చెప్పిన విధంగానే ఇష్టారాజ్యంగా ఇందిరమ్మ పేరుతో ఇసుక ట్రాక్టర్లు పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇందుకు ఉదాహరణే గురువారం లింగంపల్లి గ్రామంలో ఇసుక అక్రమంగా తరలిపోతుందని గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ విషయంపై వేములవాడ రూరల్ తహసీల్దార్ అబుబాకర్ అక్కడికొచ్చి తనిఖీ చేశారు. మూడు మండలాల నుంచి వచ్చే ట్రాక్టర్ల అనుమతులు ఒకటి, తరలింపు మరొకటి ఉండడాన్ని గుర్తించారు. ఇందులో కొన్ని ట్రాక్టర్లకు అనుమతులివ్వకున్నా వాగులో దింపి ఇసుక లోడుతో తరలిస్తుండగా పట్టుకున్నారు. ఎలాంటి అనుమతుల్లేకుండా ఎలా వచ్చారంటూ అధికారులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మూడు మండలాల నుంచి ట్రాక్టర్ యజమానులు ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలనివ్వకుండానే తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

ఆయన ఇష్టారాజ్యం..!

మూలవాగులో రెవెన్యూ సిబ్బంది ఇష్టారాజ్యంగా అనుమతులిస్తున్నారని కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం కొంతమందికి ఇసుక అనుమతులివ్వకుండా ఆయనకు నచ్చిన వారికి, పైరవీ ఉన్నవారికి మాత్రమే అనుమతి పత్రాలిస్తున్నారని పలువురు ఆరోపించారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఇసుక అనుమతులివ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మాత్రమే అనుమతులివ్వాలని కోరుతున్నారు.



వీర్నపల్లి: భూక్యతండా గ్రామ పంచాయతీలోని అంగన్వాడీ నూతన భవనం అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసినా.. ఇంతవరకు ప్రారంభించకపోవడంతో అక్కడి గిరిజన చిన్నారులు ఓ అద్దె ఇరుకు ఇంట్లో అంగన్వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించాలని ఇక్కడి గిరిజన గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



సిరిసిల్లటౌన్: తరలుతున్న కాంగ్రెస్ నాయకులు



వేములవాడ: బోయినపల్లి నుంచి బయలుదేరుతున్న నాయకులు

సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన మల్లికార్జున ఖర్గే సభకు సిరిసిల్ల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నేతలు తరలివెళ్లారు. బస్సులు, కార్లలో కార్యకర్తలు వందల సంఖ్యలో వెళ్లగా.. యాత్రను పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ ప్రారంభించారు. ఆకునూరి బాలరాజు, దుబాల వెంకటేశం, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ: బోయినపల్లి మండలంలోని 23 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు సభకు తరలివెళ్లారు. వన్నెల రమణరెడ్డి, బోయిని ఎల్లేశ్‌యాదవ్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట నుంచి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, సద్ది లక్ష్మారెడ్డి, గుండాడి రాంరెడ్డి తదితరులు వెళ్లారు.

గంభీరావుపేట: గంభీరావుపేట, ముస్తాబాద్ మండలాల నుంచి మండల అధ్యక్షులు హమీద్, బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో తరలివెళ్లారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి నుంచి మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వెళ్లారు.

కోనరావుపేట: మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా ఆధ్వర్యంలో వెళ్లారు.

ఇల్లంతకుంట: మండల నాయకులు బెజ్జంకి క్రాసింగ్ వద్ద సమావేశమై ఉండగా.. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. భాస్కర్‌రెడ్డి, పసుల వెంకటి, వి.వెంకటరమణారెడ్డి తదితరులు వెళ్లారు.

ఏఐసీసీ చీఫ్‌తో ప్రభుత్వ విప్



వేములవాడ: ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, చేపడుతున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలు, రాజన్న ఆలయ విస్తరణ, పట్టణాభివృద్ధిని వివరించినట్లు చెప్పారు.

అపరిచితులకు సమాచారమివ్వొద్దు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై లక్ష్మణ్

వీర్నపల్లి: మోడల్ స్కూల్లో శుక్రవారం ఎస్‌ఐ లక్ష్మణ్ సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో తుమ్మ శ్రీనివాస్ హాజరయ్యారు. ఎస్సై మాట్లాడుతూ.. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని, నేరుగా గాని మీ వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే తెలపొద్దన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్, డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ క్రైమ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గాడి తప్పిన విద్యావ్యవస్థ



గిరిజన గురుకులం ఎదుట బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

తంగళ్లపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురవుతోందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ, ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. విద్యార్థుల యోగక్షేమాలు, వసతుల గురించి తెలుసుకోవడానికి వెళ్తే గేటుకు తాళం వేసి ప్రిన్సిపాల్ లోపలికి అనుమతించలేదని, మహిళా నాయకురాళ్లు, మాజీ ఎంపీపీలను సైతం లోనికి రానివ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల, నేరెళ్ల సింగిల్విండో చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్, మాజీ ఎంపీపీలు పడిగెల మానస, పూసపెల్లి సరస్వతి, కోడి అంతయ్య, మాజీ సర్పంచులు మాట్ల మధు, అంకారపు అనిత, నాయకులు నవీన్‌రావు, వెంకటరమణారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులను ఆదుకోవాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రమ తదితరులు

సిరిసిల్లటౌన్: ప్రభుత్వాల అసంబద్ధ విధానాలతో కుదేలైన బీడీ పరిశ్రమ కార్మికులను వెంటనే ఆదుకోవాలని తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి ఎస్.వి.రమ కోరారు. శుక్రవారం బీవైనగర్‌లోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవనంలో యూనియన్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో జూలై 27, 28ల్లో సిరిసిల్లలో జరిగే బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా మూడో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, కార్యదర్శి కోడం రమణ, సూరం పద్మ, గుర్రం అశోక్, అన్నల్దాస్ గణేశ్, శ్రీరాముల రమేశ్ చంద్ర, దాసరి రూప, గోవిందు లక్ష్మణ్, జిందం కమలాకర్, బెజుగం సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు నివాళి



వేములవాడఅర్బన్: నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వేములవాడఅర్బన్: న్యూఅర్బన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు విక్రుతి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

సిరిసిల్లటౌన్: దొడ్డి కొమురయ్య ఆశయాలు అన్ని తరాలకు ఆదర్శమని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. తెలంగాణ భవనంలో నిర్వహించగా.. మాట్లాడారు. పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, కల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. గుండారపు కృష్ణారెడ్డి, కృష్ణహరి, చీటీ లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంలో మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బొంగు మల్లేశంయాదవ్, కోట లింగం తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్ మండల కేంద్రంలో సెస్ మండల డైరెక్టర్ అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లబాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చల్లా అనసూర్యకు న్యాయం చేయాలి



మాట్లాడుతున్న రాములు

సిరిసిల్ల అర్బన్: బోనాలకు చెందిన చల్లా అనసూర్య 2 ఎకరాల భూమి ఇతరుల పేరు మీదికి మారిందని, ఆ భూమిని ఆమె పేరు మీదికి మార్చాలని అఖిలపక్ష నాయకులు రాగుల రాములు, కంసాల మల్లేశం కోరారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తహసీల్ కార్యాలయంలో వీఆర్‌ఏగా పని చేస్తున్న మాడుదుల మొండయ్య అనే వ్యక్తి పేరు మీద 1–10ఎకరాల భూమి తప్పుగా రికార్డుల్లో నమోదైందని, మిగతా 30 గుంటల భూమి సస్పెక్ట్ భూమిగా ధరణిలో నమోదైందన్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోశయ్యకు నివాళి



నివాళి అర్పిస్తున్న బెటాలియన్ కమాండెంట్ ఎంఐ సురేశ్, పోలీస్ సిబ్బంది

సిరిసిల్ల అర్బన్: పట్టణ పరిధిలోని 17వ బెటాలియన్ సర్దాపూర్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ ఎంఐ సురేశ్ ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అసిస్టెంట్ కమాండెంట్ జగదీశ్వర్‌రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక

గంభీరావుపేట: లింగన్నపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో లింగన్నపేటకు చెందిన సాధిక, శ్రీజ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గంగారాం తెలిపారు.

ముస్తాబాద్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు అంబటి రవీందర్ తెలిపారు. గంప మైథిలి, గూడ అశ్వినికి అభినందనలు తెలిపారు.

కొత్తపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దిద్ది హరిప్రియ, అబ్బతిని వరుణ్, తారక ప్రసన్న, వంగపల్లి సాయిధ్రువిత్, అల్లే అభిరామ్, సాయం సంజన, తొండ్ల రోషన్ ఎంపికయ్యారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన శ్రీకళ, మహిత పెద్ద బడిలో పదోతరగతి చదివి ఉత్తీర్ణత సాధించారు. ఇద్దరు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. రాచర్లగొల్లపల్లికి చెందిన పందిర్ల ప్రణవి స్థానిక హైస్కూల్‌లో పదోతరగతి చదివింది. బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



బండి సంజయ్‌తో అక్షయ, ఆదిత్య

వేములవాడ అర్బన్: ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో మృతిచెందిన కూన తిరుపతి కుటుంబానికి అండగా ఉంటానని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. వేములవాడ నంది కమాన్ కూడలి వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన యువకుడు తిరుపతి మరణించారు. శుక్రవారం కోనరావుపేట మండల పర్యటనకు వచ్చిన మంత్రిని తిరుపతి భార్య లావణ్య, కుమారులు ఆదిత్య, హేమంత్, కూతురు అక్షయ కొలనూర్‌లో కలిశారు.

శిలాఫలకం మాయం



శిలాఫలకం లేని ప్రారంభోత్సవ వేదిక

కోనరావుపేట: మరిమడ్లలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించి మంత్రి వెళ్లకముందే శిలాఫలకం మాయమైంది. మరిమడ్లకు వచ్చిన కేంద్ర మంత్రి రూ.5.14కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అక్కడి నుంచి ఆయన వెళ్లకముందే కాంట్రాక్టర్ శిలాఫలకాన్ని తొలగించారు. ప్రారంభించిన కొద్దిసేపటికే శిలాఫలకం కనిపించకపోవడం చర్చనీయాంశమైంది.

సమ్మె విజయవంతం చేయాలి



తంగళ్లపల్లి: పద్మనగర్‌లో సమ్మె నోటీసు ఇస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: జూలై 9న బీడీ పరిశ్రమల జాతీయ సమ్మె సందర్భంగా శుక్రవారం మండలంలోని పలు బీడీ పరిశ్రమలకు సమ్మె నోటీసులు అందజేసినట్లు తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్రకోల ఆంజనేయులు తెలిపారు. బీడీ కార్మికులు, ప్యాకర్లు, బట్టి, చటన్ నెలసరి ఉద్యోగులు, టేకేదార్లు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాగారపు ఎల్లయ్య, ప్రభు, వేణు, రాము, నర్సయ్య, కార్తీక్, శ్రీకాంత్, సురేశ్, నారాయణ, విజయ్, ప్రసాద్, రాజు, లత, శారద, మంజుల, రేణుక, మమత, లక్ష్మి పాల్గొన్నారు.

గంభీరావుపేట: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని గంభీరావుపేట మండల సీఐటీయూ నాయకులు కోరారు. సమ్మెకు సంబంధించిన ప్రచార పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు.

సమ్మెకు బీడీ పరిశ్రమ యాజమాన్యాలు మద్దతునివ్వాలని నాయకులు కోరారు. సమ్మె రోజున బీడీ పరిశ్రమను బంద్ చేయాలని నోటీసులను అందించారు. సిద్ది రాములు, ఎల్లయ్య, ముద్రకోల ఆంజనేయులు పాల్గొన్నారు.

చందుర్తి: ఎంపీడీవో రాధకు మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా నాయకుడు మల్యాల నర్సయ్య సమ్మె నోటీసు అందజేశారు. బాబు, వజ్రవ్వ, నెరెల్ల లచ్చవ్వ, సంజీవ్, నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

వేములవాడ: మిడ్ మానేరు ప్రాజెక్టులో ముంపునకు గురైన నీలోజిపల్లిలో తహసీల్దార్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వాసితుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గతంలో ఉన్న దరఖాస్తులను చదివి వినిపించారు. దరఖాస్తులపై విచారణ చేపట్టి అర్హులను గుర్తిస్తామని తెలిపారు.

వాహనాల తనిఖీ



తంగళ్లపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి వాహనాల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. పలువురికి చలానాలు విధించి కేసులు నమోదు చేశారు. ఎస్సై ఎం.ఉపేంద్రచారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన

రుద్రంగి: పీఎం ధర్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్, జన భగీధరి అభియాన్ పథకాల కింద మండలంలోని గ్రామాలను ఎంపిక చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల అధికారులు వీరునితండా, అడ్డబోరుతండా, దెగావత్‌తండా, గైదిగుట్టతండా గిరిజనులకు దెగావత్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆధార్ కార్డు, కుల సర్టిఫికెట్లు, జన్‌ధన్ బ్యాంకు అకౌంట్ తదితర గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారిణి భారతి, సీడీపీవో, గిరిజన అభివృద్ధి అధికారిణి సంగీత, రుద్రంగి తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో నట్రాజ్, మండల అధికారులు, గిరిజనులు పాల్గొన్నారు.

మహిళల్లో అక్షర చైతన్యం రావాలి



సమీక్షలో మాట్లాడుతున్న రాష్ట్ర సంచాలకులు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: అక్షరాస్యత పెంపునకు ఆగిన చదువుల కొనసాగింపునకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సార్వత్రిక విద్యావిధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సంచాలకులు మహ్మద్ నుమాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహిళా సమాఖ్య సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాల కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. డీఈవో వినోద్, ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అనుమతి లేని పాఠశాలలను సీజ్ చేయాలి



ఎంఈవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వేములవాడరూరల్: అనుమతులు లేకుండా నడిపిస్తున్న పాఠశాలలను సీజ్ చేయాలని ఆర్‌ఎస్‌ఎఫ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈవో బన్నాజీకి వినతిపత్రం అందజేశారు. పట్టణ అధ్యక్షుడు దూస సాయి మాట్లాడుతూ.. పట్టణంలో విద్యార్థుల ప్రవేశాలు చేస్తూ కొన్ని ప్రైవేటు పాఠశాలలు కొనసాగుతున్నాయన్నారు. ఏపూరి విష్ణువర్ధన్, భాస అభిషేక్, తాండ్ర రామ్‌చరణ్, మోక్షిత్, నవీన్, కార్తీక్, సాగర్, అభినయ్ పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన బార్ అసోసియేషన్



వేములవాడ: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి పలు సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను అందించారు. న్యాయమూర్తులు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండ రవి తెలిపారు. గడ్డం సత్యనారాయణరెడ్డి, కటకం జనార్దన్, నాగుల సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.